తెలంగాణ ప్రజావారధి
ప్రతి అడుగు నిజం వైపు
www.telanganaprajavaradhi.com
తెలుగు దినపత్రిక



హైదరాబాద్ శుక్రవారం 10 - 04 - 2026 ఎడిటర్ : యాదగిరి అవిశెట్టి పేజీలు : 2

# ప్రభుత్వ డిగ్రీ కాలేజీకి సుల్తాన్‌చందు ట్రస్ట్ విరాళం




**ప్రజావారధి/ఆలేరు**

ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల గ్రంధాలయ శాఖ చొరవతో ప్రముఖ ప్రచురణ సంస్థ సుల్తాన్ చందు ట్రస్ట్ 2,67,271ల విలువ కలిగిన పుస్తకాలు గురువారం విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రాజారాం వివిధ సబ్జెక్టుల్లో రిఫరెన్స్‌గా పోటీ పరీక్షలకు ప్రత్యేకంగా ఉపయోగించే 1380 పుస్తకాలను ఎంపిక చేసి కళాశాల గ్రంథాలయానికి తెప్పించడానికి కృషి చేసిన గ్రంథాలయ అధికారి జ్యోతిని అభినందించారు. విద్యార్థులు విజ్ఞానాన్ని పుస్తకాల ద్వారా పెంపొందించుకోవడానికి సహకారం అందించిన సుల్తాన్ చందు ట్రస్ట్‌కు ప్రిన్సిపాల్, అధ్యాపకులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే ప్రభుత్వ మద్దతు ధర

**ప్రజావారధి/శాలిగౌరారం**



ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు ప్రభుత్వ మద్దతు ధర లభిస్తుందని శాలిగౌరారం మండలం శాలిలింగోటం సర్పంచ్ వంగూరి కవితవెంకన్న అన్నారు. మండలంలోని శాలిలింగోటం గ్రామంలో సింగిల్‌విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొనుగోలు కేంద్రానికి నాణ్యమైన ధాన్యం తీసుకవచ్చి ప్రభుత్వ మద్దతు ధర పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఈవో నిమ్మల ఆంజనేయులు, ఏఈవో యూనిస్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కందాల సమరం రెడ్డి, చామల వెంకటరమణా రెడ్డి, బోడ అరుణ్ కుమార్, బ్యాంక్ సిబ్బంది కర్నాటి శంకర్, నిమ్మల నరేష్, నాయకులు పాక బాలయ్య, పాక వీరయ్య, ఆకుల శ్రీను, తొట్ల పుల్లయ్య, లోడే సత్తయ్య, పాక రాములు, వేముల నరేష్, చిత్తలూరి రామలింగయ్య, అర్రురి శంకరయ్య, మాదగోని అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# బండమీదిగూడెంలో విద్యుత్ సమస్యలకు పరిష్కారం



ప్రజావారధి/శాలిగౌరారం

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా శాలిగౌరారం మండలం బండమీదిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో వీధిలైట్లు, ట్రాన్స్‌ఫార్మర్లకు సంబంధించిన లూజ్ లైన్ల సమస్యలను గురువారం విద్యుత్ అధికారులు, సిబ్బంది పరిష్కరించారు. గ్రామ సర్పంచ్ అన్నెబోయిన పుష్పసుధాకర్, ఉప సర్పంచ్ కప్పల పవిత్ర,వార్డు మెంబర్లు, గ్రామ ప్రజలు, కార్యకర్తలు, నాయకుల సమక్షంలో కరెంటు సమస్యలన్నింటినీ పరిష్కరించారు. గ్రామంలో నెలకొన్న వీధిలైట్ల సమస్యతో పాటు లూజ్‌గా ఉన్న విద్యుత్ లైన్లను సరిచేయడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.